కర్నూలు | నంద్యాల
వార్త
9 జూలై, 2024 మంగళవారం పేజీలు

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యస్థానం చేరండి : జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, జూలై 8, ప్రభాతవార్త:** వాహనదారులు హెల్మెంట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. అజాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని సూచించారు. సోమవారం ప్రెస్‌నోట్ రీలిజ్ చేశారు. 30,042 మంది ద్విచక్రవాహనదారులు ప్రమాదాల్లో చనిపో యారని వీరందరు హెల్మెట్ దరించకపోవడం వల్ల ఇంత మంది పౌరులు చనిపోయారని దిగ్భాంతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలపై కళాశాలలు, స్కూల్స్ అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. చాల మంది అలసత్వాన్ని ప్రదర్శిస్తు రోడ్లపై హెల్మెంట్ ధరించకుండా బైక్‌పై ప్రయాణం చేస్తుంటారన్నారు. అట్టివారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అతివేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాల అంచులో చేరుకుంటారని హెచ్చ రించారు. ప్రయాణం చేసేటప్పుడు ఒక్కసారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. హెల్మెంట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుందని అందోళన వ్యక్తం చేశారు. మనభద్రత కోసం మనపై అధారపడి ఉన్న వారి కోసం హెల్మెంట్ తప్పనిసరిగా ధరించండి. ప్రమాదాల్లో బండి నడుపుతున్న వ్యక్తితో పాటు రోడ్డుపక్క నడిచే పాదాచారులు కూడ మీరు చేసే తప్పిదం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఏది ఏమైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని అదేశించారు.

## ప్రశాంతంగా ఉన్న..
# ఆదోనిలో చిచ్చురేపొద్దు..!

**- వైసిపి నాయకులు ఎమ్మెల్యే పార్థసారథిని ట్రోల్ చేయడం మానుకోవాలి**
**- జనసేన ఇంచార్జ్ మల్లప్ప**

**ఆదోని,జూలై 8,ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉన్న ఆదోనిలో వైసిపి నాయకులు చిచ్చురేపొద్దని,వైసిపి నాయకులు ఎమ్మెల్యే పార్థసారథిని ట్రోల్ చేయడం మానుకోవాలని జనసేన నియోజకవర్గ ఇంచార్జ మల్లప్ప అన్నారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదోని అధికారం కోల్పోయిన వైసిపి నాయకులు దౌర్జన్యధోరణి అవలంభిస్తూ అధికారులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నెలరోజులు కూడా కాలేదని అప్పుడే కూటమి నాయకులపై దుమ్మెత్తి పోయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారిగా పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే పార్థసారథిపై కొందరు పనికట్టుకుని దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కూటమి నాయకుల మద్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్య పార్థసారథి జరిపిన రివ్యూ మీటింగ్‌కు ఆహ్వానం లేదని మున్సిపల్ కమీషనర్‌పై వైస్ చైర్మన్ నరసింహులు చిందులు వేయడం సరికాదన్నారు. అధికారం మారినా ఇంకా తమ పెత్తనమే జరగాలని వైసిపి నాయకులు వ్యవహరించడం మానుకోవాలన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారినా ప్రజలకు చేసిన అన్యాయం పట్ల వారికి తగిన శాస్తి జరిగేలా చూస్తామన్నారు. కూటమిలో పార్టీ బలోపేతం చేసుకునే దిశగా ఎవరికి వారే ప్రయత్నాలు చేయవచ్చని అంతమాత్రాన విభేదాలు ఉన్నాయని ప్రచారం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా దుష్ప్రచారం మానుకోవాలని లేనియడల తాము కూడా ఎదురుదాడి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రేణువర్మ, రాజశేఖర్, పులి రాజు, వెంకటేష్, చిరుత, రాజశేఖర్, శ్యామ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి అర్జీని సత్వరమే.. పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టరు రంజిత్ బాష**

**కర్నూలు హస్పిటల్, జూలై 8, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాష జిల్లాస్థాయి అధికారులను విడియోకాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన అడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం-పిజిఆర్ఎస్)కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టరు పి రంజిత్ బాష,జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను అన్నింటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులను అదేశించారు. అదేవిధంగా వచ్చిన ఆర్జీలను కూడ సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఏలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అధికారులను అదేశించారు. రెవిన్యూశాఖకు సంబంధించిన సమస్యలను ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే పరిష్కరించాలని విడియోకాన్ఫరెన్స్ ద్వారా తహాశీల్దార్‌లను అదేశించారు. ప్రతిరోజు ఈ అంశంపై సమీక్షించుకోవాలని కలెక్టరు అదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య, డిఆర్వో మదుసూధన్‌రావు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌అధికారులు అదృశ్యమైన బాలికను వెతికి తల్లిదండ్రులకు అప్పకించాలి - ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి

**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త :** అదృశ్యమైన బాలికను వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించాలనీ నందికొట్కూరు సిఐ, ముచ్చుమర్రి ఎస్ఐలకు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు.ఎల్లాల గ్రామానికి చెందిన బోయ చిన్న మద్దిలేటి, కూతురు వాసంతి (8) ఆదివారం అదృశ్యమైంది. బాలిక ఆచూకి తెలియక పోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీస్‌లకు పిర్యాదు చేయడంతో పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఎంపిగా ఎంపికైన డాక్టర బైరెడ్డి శబరి సోమవారం ప్రథమంగా నందికొట్కూరుకు వచ్చిన సందర్భంగా ఎల్లాల గ్రామంలో బాలిక అదృశ్యమైన సమాచారం ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి తెలియడంతో హుటాహుటీన ఎల్లాలకు వెళ్లి బాలిక తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి పరమార్శించారు. ఎంపిని చూడగానే బాలిక తల్లి కన్నీరుమున్నీరయ్యారు. దీంతో ఎంపి శబరి వారినిఓదార్చారు. అధైర్యపడవద్దునేను మీకు అండగావుంటాను బాలికన వెతికి తెప్పించే బాధ్యత నాదే అనీ దైర్యం చెప్పారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లినందికొట్కూరు రూరల్ సిఐవిజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్‌కు బాలిక ఎక్కడున్నా తొందరగా వెతికి బాలికను తల్లిదండ్రులకుఅప్పజెప్పాలనీఈ సంఘ టనను సీరియస్‌గా తీసుకోవాలనీ సిఐ విజయభాస్కర్, ఎస్ఐ జయశేఖర్‌కు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశించారు.





## ప్రాణాలు తీసిన నకిలీ వైద్యం..!

**- గోనెగండ్ల మండలంలోని నకిలీ వైద్యానికి బాలుడు బలి**
**- ఆ నకిలీ వైద్యుడు మనుషులకే కాదు పశువులకు కూడా వైద్యం చేస్తాడు**
**- చదివింది పదో పరతగతి లోపే..**

**గోనెగండ్ల జూలై 8 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలం పరిధిలోని ఓ గ్రామంలో నకిలీ వైద్యుడు చేసిన ఇన్‌జెక్షన్ వికటించి ఆదే గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన జరిగింది.గత 12 రోజుల క్రితం ఆ బాలుడికి జ్వరం వచ్చింది.దీంతో బాలుడి తల్లిదండ్రులు నకిలీ వైద్యుడిని ఆశ్రయించారు.ఈ వైద్యుడు ఇన్‌జెక్షన్ చేశాడు.ఇన్‌జెక్షన్ వేసిన మూడు నాలుగు రోజులకు ఇన్‌జెక్షన్ వేసిన చోట గడ్డ ఏర్పడింది. అ తరువాత గడ్డ నుంచి చీము,రక్తం రావడం తీవ్రం కావడంతో కర్నూలు ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.అక్కడ ఆరు రోజుల పాటు వైద్యం చేయించినప్పటికి నయం కాలేదు.పరిస్థితి విషమించింది.బాలుడు శరీరం నుంచి చీము,రక్తం రావడంతో పాటు కండ కూడా ఊడిపోవడం,శరీరం లోని ఇతర భాగాలు కూడా చెడిపోయి ఆదివారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు.బాలుడికి వైద్యం చేసిన ఆ వైద్యుడు పశువులకు కూడా వైద్యచేస్తాడని ఆ గ్రామంలో చెప్పుకుంటున్నారు.ఆ నకిలీ వైద్యుడు పదోతరగతి లోపే చదివినట్లు గ్రామంలో ప్రచారం ఉంది. గత 20 రోజుల క్రితం ఈ వైద్యుడు వేసి ఇన్‌జెక్షన్ కారణంగా శరీరంపై గడ్డలు వచ్చి చీము కారి కోలుకోలేక 60 ఏళ్ల నిండిన మరో వ్యక్తి మృతి చెందినట్లు కూడా ఆ గ్రామంలో ప్రచారం సాగుతుంది.ఇటీవల మండలంలో నకిలీ వైద్యుల బెడద పెరిగింది.ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కాల్వలను తలిపిస్తున్న సిసి రోడ్లు..

**: తరిగోపులలో అధ్వానంగా పారిశుద్ధ్యం**

**జూపాడుబంగ్లా, జూలై 8 ప్రభాతవార్త**

రోడ్లపై పారుతున్న మురుగు, వీధుల్లో పేరుకుపోయిన చెత్త, ప్రజలపై దోమల దండయాత్ర చేస్తున్నాయి. పల్లెల్లో పారుశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మండలం లోని తరిగోపుల గ్రామ పంచాయితీ ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. పూడిక కారణంగా కాలువల్లో మురుగు ముందుకు కదలడం లేదు. బిసి కాలనీలోని మెయిన్ రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తుంది. దీంతో బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దోమలు వృద్ధి చెందంతో ప్రజలకు ప్రమాదం పొంచి వుంది. బిసి కాలనీలో సరైన డ్రైనేజ్ వ్యవస్తలేక మురికి నీరంతా సిమెంట్ రోడ్డుపైనే నిలబడుతుందని, అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్ రోడ్డుపై మురికినీరు నిలబడం వలన పాచిపట్టి నడిచే సందర్భంలో జారి కిందపడి గాయాల పాలవుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# శబరమ్మకు టికెట్టు రాకుండా అడ్డుకున్నారు -బైరెడ్డి

**- సాగునీటి కోసం యం.పి.కృషి చేయాలి**



**నందికొట్కూరు,జూలై 8,ప్రభాతవార్త:** శబరమ్మకు నంద్యాల పార్లమెంట్ టికెట్టు రాకుండా అడ్డుకున్నారని అయిన నారా చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకంతో ఆమె టికెట్టు ఇచ్చారని ఎన్ని అడ్డంకులు కల్పించిన ప్రజలు, రైతులు, నాయకులు ఆమెను గెలిపించారని మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల పార్లమెంట్ సభ్యులు తొలిసారి నందికొట్కూరుకు రావడంతో విజయోత్సవ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన అభినందన సభలో బైరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో జగన్‌మోహాన్‌రెడ్డి పీడవిరగడ అయిదని ప్రజలకు ఏమి చేయాలో తెలియని మూర్ఖుడని, జగన్ కేసులతో వైకాపా ఉండే ప్రశక్తే లేదన్నారు. ఈ ప్రాంతానికి రైతులు నీళ్ళ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రక్కనే నీళ్ళు పోతున్న ఏమి చేయలేని పరిస్థితి అని, వారి అప్పులు తీరాలన్నా, కరువు నుండి విముక్తి కలుగాలన్న దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్ళి ఎత్తిపోతల పథకంతో నీటి వసతి కల్పించాలని అలాగే సిద్దేశ్వరం అలుగుకు బ్రిడ్జి కం బ్యారేజి ఏర్పాటుకు యం.పి.శబరమ్మ కృషిచేయాలని ఆయన తెలిపారు. నేను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నందికొట్కూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పట్టణాభివృద్ధికి అన్నా మీ వెంట నడుస్తానని టిడిపిలో చేరారని దీనిపై కొంత మంది అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. నీతి నిజాయితీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కట్టుబడి ఉంటాడన్నారు. పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరమ్మని మీ ఆడబిడ్డగా మీకు అప్పగిస్తున్నాని మీరు ఆదరించి అభివృద్ధికి తోడ్పాడాలని మీకు అండగా నేనుంటానని ఆయన తెలిపారు. జై తెలుగుదేశం, జై యన్.టి.ఆర్. జై చంద్రబాబు అని బైరెడ్డి నినదించడంతో ఒక్కసారిగా వేలాది మంది ప్రజలు గొంతులు కలుపడంతో పట్టణం మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి బాట..

**- పేదోడి సొంతింటి కళ నేరవేర్చడమే టిడిపి లక్ష్యం**
**- శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు జూలై08,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీతో పేదల సొంతింటి కళ నేరవేరి నిర్మాణ రంగం ఉపందుకుంటుందని శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక పాలసీ తీసుకోని రావడం అభినందనీయమ న్నారు. ఉచిత ఇసుక విదానం వలన సామాన్యులకు భారీ ఉరట లబించనుందని ఇచ్చిన హామీ మేరకు జీఓ నెంబరు 48 విడుదల చేసి నెల రోజుల లోపే ఉచిత ఇసుక పాలసిని తెచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అభ్యూన్నతికి రాష్ట్ర ప్రగతికి ఈ ఉచిత ఇసుక పాలసీ దోహదపడుతుందనే నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులోకి ఉంచాలనదే తెలుగు దేశం పార్టీ విదానం అన్నారు. పారదర్శకత ముందు చూపుతో శాండ్ పాలసీని రూపోందిం చిన్నట్లు ఎంఎల్‌ఏ బుడ్డా తెలిపారు. గత వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి ప్రభుత్వంలో బినామీ సంస్థలైన జెపి వెంచర్స్ సంస్థకు కాంట్రాక్టరును అప్పగించి ఇసుక మాఫియాను నడిపి ఒక్కొక్క ఇసుక కుంభకోణం ద్వారా రూ.50వేల కోట్లకు పైగా గొలగొటారని చెప్పారని చెప్పారు. వైసిపి నేతలే స్వయంగా ఇసుకాసుర ఆవాతరం ఎత్తి దోచుకు న్నారని ఆరోపించారు. పేదలు ఇళ్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఖర్చు అవుతే వైసిపి పాలనలో ఇసుక కొనుగోలు చేయడానికి రూ.3క్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. గృహా నిర్మాణశాఖకు సరఫరా పేరుతో 98లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారన్నారు. వైసిపి నేతలు మింగిసినా ఇసుకతో దాదాపు రూ.10లక్షలకు పైగా ఇళ్ళు కట్టవచ్చు అంటూ అవినీతి ఏ స్థాయిలో చేశారో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలను నిరోదిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ద్యేయంగా ఎన్‌డిఏ ప్రభుత్వం ఈ పాలసి రూపోందించిందని దీనిపై నిరంతరం విజులెన్సు పర్యవేక్షణ సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటి నిబనందనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా రాష్ట్ర ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తూ నియోజకవర్గంలోని పేద ప్రజలు సొంతింటి కళ నేరవేర్చే విదంగా టిడిపి ప్రభుత్వం ఇసుక పాలసీని అందుబాటులోకి తెచ్చి రాష్ట్ర ప్రగతి బాటలు వేసేందుకు టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని వివరించారు.




## రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిని కలిసిన కలెక్టరు



**నంద్యాల, జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజనార్ధనరెడ్డిని నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మర్యాద పూర్వకముగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు. సోమవారము బనగానపల్లె బిసి క్యాంప్ కార్యాలయం కలెక్టరు రాజకుమారి ఉదయమే కలిపి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరము మంత్రితో జిల్లాకు సంబందించి పలు అంశాలను చర్చించారు.

## రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన ఎయస్‌పి



**నంద్యాల, జూలై 8,ప్రభాతవార్తప్రతినిది** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డిని నంద్యాల ఎయస్‌పి ప్రవీణ్‌కుమారు మర్యాద పూర్వకముగా కలిశారు. సోమవారము ఉదయమే బనగానపల్లెలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎయస్‌పి కలిసి శుబాకాంక్షలు తెలిపారు. అనంతరము జిల్లాలో శాంతి భద్రతల విషయంపై చర్చించినట్లు సమాచారము.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరుటౌన్,జూలై 8,ప్రభాతవార్త:** ఇటీవలే పదవి భాధ్యతలు చేపట్టిన కలెక్టర్ రాజకుమారిని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. నియోజకవర్గం అభివృద్ధికి సహాయ సహాకారాలు అంధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు

**ఆదోని,జూలై 8,ప్రభాతవార్త**

వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు,మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. అనంతరం వైసిపి పార్టీ కార్యాలయం నుండి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే ఏరియా హాస్పిటల్‌లో పాలు,బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,వైసిపి పట్టణ అధ్యక్షులు వాల్మీకి దేవా,చైర్ పర్సన్ బోయ శాంత,సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్‌లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ



పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 41ప్రాజెక్టులు పూర్తి చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మరి అటువంటి మహానాయకుడి అడుగుజాడల్లో ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడుగా తండ్రి ఒక అడుగు ముందుకేస్తే ఆయన కుమారుడు 10ముందుకేసి విద్య,వైద్య,మహిళలు,రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు. 2029లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా పనిచేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సన్నీ, జులేఖ, శ్రీలక్ష్మి, మంజుల, కౌన్సిలర్లు,వైస్ చైర్మన్ నరసింహులు, అశోక్,సురేష్,ఫయాజ్ స్వామి,సిద్ద, మల్లికార్జున, ఆనంద్,కాలభైరవ,గోవిందు,మలేకర్ గోవిందు,చిన్న వీరప్ప,తాయన్న,తిక్కన్న,చలపతి,మనీ,అకుల్ అమాన్,అక్బర్,ఎర్రస్వామి,రవి,గంగాధర్,తిక్కన్న, ఉచ్చీరప్ప,రంగస్వామి,వికె వెంకటేష్, కిషోర్,రహిమాన్,మాధవరెడ్డి,వెంకటేష్,నాగ రామదాస్,అరుణ్,యువరాజు,లక్ష్మణ,రాముడు,బాబు,లక్ష్మీనారాయణ,నారి,నాగరాజు,సాంబ,కుప్పయ్య,తిక్కన్న,దానం శ్రీధర్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ అధ్యక్షుడు సాయినాథ్‌లు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. రాజశేఖర్‌రెడ్డి చిరకాల కోరిక రాహుల్‌గాంధీని దేశ ప్రధానిగా చూడాలనే తాపత్రయం చెందేవారని వైఎస్సార్ ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రతి కాంగ్రెస్ పార్టీ సైనికుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్,విద్యార్థి సంఘం నాయకులు బసవరాజు,వీరేష్,రంగన్న,ఆదోని మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి,ఏజెంట్ నరసన్న,రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**తుగ్గలి,జూలై 8,ప్రభాతవార్త :** వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వైసిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,యువ నాయకులు మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ అహర్నిషలు కృషి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా ఆయన స్ఫూర్తి బతికే ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,కోఆప్షన్‌మెంబర్ చాంద్ భాషా,తుగ్గలి ఎంపిటిసి రాజు,అమర్‌నాథ్‌రెడ్డి,కారం భాస్కర్‌రెడ్డి,అట్లా గోపాల్‌రెడ్డి,బసిరెడ్డి,శభాష్‌పురం హనుమంతు,గుంత రఘు,గంగాధర్,ఓబులేషు,గోవిందరాజులు,పకీరప్ప,తీరప్ప, ఈశ్వర్‌రెడ్డి,రామకొండ,సుధాకర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి,పగిడిరాయి హనుమంతు,సత్యప్ప,ఆంజనేయులు,బొందిమడుగుల ఎంపిటిసి జిల్లా సుంకన్న,రాతన సర్పంచ్ రాచప్ప,భీమానాయక్,ముక్కెళ్ల వెంకటేష్,అమీనాబాద్ రామాంజనేయులు, హనుమేష్‌తో పాటు మరింతమంది వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం అమలుపై హర్షం

**: టిడిపి,జనసేన నాయకులు నరవ రమాకాంత్‌రెడ్డి,గణేష్**

**పెద్దకడుబూరు,జూలై 8,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నెలరోజులకే ఉచిత ఇసుక విధానం అమలు చేయడం పట్ల టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,జనసేన మండల అధ్యక్షులు గణేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వారు వేర్వేరుగా విలేకర్లతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం వల్ల భవన నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని అందులో పని చేసే ఎంతోమంది కార్మికులకు చేతినిండా పని దొరుకుతుందన్నారు. వేలకు వేలు డబ్బులు పెట్టి పేదప్రజలు ఇల్లు నిర్మాణానికి ఇసుక కొనలేక ఇబ్బందులు పడేవారని నేడు సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు తీసుకున్న నిర్ణయం వల్ల ఎంతోమంది ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మొన్న పెంచిన కొత్త పింఛన్లు అమలు నేడు ఉచిత ఇసుక విధానం అమలు చేయడం ఇలా ఒక్కొక్కటిగా ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలుగుదేశం ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పజెప్పాలి

**ఆదోని,జూలై 8,ప్రభాతవార్త :** నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పజెప్పాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని ప్రజాదర్బార్ కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అఖండ మాట్లాడుతూ నీట్-2024పరీక్ష ఫలితాల్లో పేపర్ లీకేజ్ అక్రమాలు,అవకతవకలు జరిగాయని దీంతో విద్యార్థులు గందరగోళానికి,భయాందోళనలకు గురయ్యారన్నారు. నీట్ పరీక్ష నిర్వహించే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. పేపర్ లీకేజ్‌పై కేంద్రప్రభుత్వ విద్యాశాఖ మంత్రి స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, డివిజన్ నాయకులు రసూల్,సునీల్,హరి తదితరులు పాల్గొన్నారు.

## జింకల బారి నుండి పంటలను కాపాడండి

**ఆస్పరి,జూలై 8,ప్రభాతవార్త**

మండలంలో రైతులు సాగు చేసిన పంటలను జింకల బారి నుండి కాపాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి హనుమంతు,నాయకులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో తహశీల్దార్ ఈరమ్మకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పరి మండలంలో గత 15ఏళ్ల నుండి రైతులు సాగు చేసుకున్న పంటలకు జింకల సమస్య ఎక్కువగా ఉందని, ప్రతి ఏడాది ఖరీఫ్ పంటలు వేసినప్పుడు జింకలు మొలక దశలోనే పంటలను సర్వనాశనం చేస్తున్నాయన్నారు. పంటలను నష్టం చేసిన పంటకు ఫారెస్ట్ అధికారులు నష్టపరిహారం ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. జింకల బారి నుండి పంటలను కాపాడుకోవడానికి రైతులు రెండు నెలల పాటు రాత్రంతా నిద్రలేకుండ పంటలను కాపాడుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు,జిల్లా ఫారెస్ట్ యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకుని దేవరగట్టులో జింకల పార్కు ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫారెస్ట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు సుందరరాజు,మసాల రవి,నాగరాజు,సుదర్శన్ తదితరులున్నారు.

## కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**- అకె రవికృష్ణ ఐపిఎస్**

**దేవనకొండ,జూలై 8,ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా మాజీ ఎస్పీ అకె రవికృష్ణ ఐపిఎస్ ఆకాంక్షించారు. సోమవారం కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కప్పట్రాళ్ల గ్రామ దత్తపుత్రుడు కర్నూలు జిల్లా మాజీ ఎస్పీ అకె రవికృష్ణ ఐపిఎస్ తన తండ్రి అకె పల్లంరాజు జ్ఞాపకార్థం ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కప్పట్రాళ్ల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కె ఈరన్న అనే విద్యార్థి స్కూల్ ఫస్ట్ రావడంతో రూ.5వేలు,సెకెండ్ వచ్చిన విద్యార్థులు కె మహేష్, అరుణాచలం ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.2500లు చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని,గ్రామం నుండి ఐఏఎస్,ఐపిఎస్‌లు రావాలని గత జిల్లా ఎస్పీ వర్చువల్‌గా విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి, పూర్వ ప్రధానోపాధ్యాయులు రామరాజు,వ్యవసాయాధికారి అక్బర్ భాషా,పాఠశాల సిబ్బంది,ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ,రైతు సంఘం అధ్యక్షులు రాజు,సిఆర్‌పి రంగన్న,చింతమాను రవికుమార్,కౌలుట్లయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన భాస్కర్

**మాధవరం(మంత్రాలయం),జూలై 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న ఎస్‌సి స్పెషల్ పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ తానుచేస్తున్నఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని ఎంఈఓ మొయినుద్దీన్ అన్నారు.సోమవారం మాధవరం గ్రామంలోని పాఠశాలలో భాస్కర్ పదవీ విరమణ కార్యక్రమంఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం భాస్కర్ దంపతులను దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. భగవంతుడు భాస్కర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘన్న,రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న,ఎంఆర్‌సిలు నరసన్నగౌడు,బంగారప్ప,భీమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు పేదల హృదయాల్లో సుస్థిర స్థానం

**- వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి**

**పెద్దకడుబూరు,జూలై 8,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,రామ్మోహన్‌రెడ్డిలు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,108,104సేవలు,పక్కా గృహాల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ ఆచారి,ముక్కరన్న, అర్లప్ప,దస్తగిరి,శ్రీరాములు,గాదిరెడ్డి,హనుమంతు,ఏసన్న,సుందరం తదితరులు పాల్గొన్నారు.

## నూర్‌భాషా దూదేకుల సంఘానికి తోడ్పాటునందించండి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన హొళగుంద మండల నూర్‌భాషా దూదేకుల సంఘం నాయకులు**

**ఆలూరు,జూలై 8,ప్రభాతవార్త :** నూర్‌భాషా దూదేకుల సంఘానికి తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాను హొళగుంద మండల నూర్‌భాషా దూదేకుల సంఘం నాయకులు కెపి పీరన్న,మండల కోఆప్షన్‌మెంబర్,నూర్‌భాషా దూదేకుల సంఘం మండల అధ్యక్షులు టిపి సాయిబేషులు కోరారు. సోమవారం కర్నూలులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మండల దూదేకుల సీనియర్ నాయకులు హుసేన్‌పీరా,సులేమాన్,మాజీ ఎంపిటిసి వన్నూరుసాబ్,బడేసాబ్, పీర్‌సాబ్,ముదుకసాబ్, దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ట్యాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం




**ఆలూరు,జూలై 8,ప్రభాతవార్త :** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో 1నుండి 12వ తరగతులకు నిర్వహించే ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్ ఫలితాల్లో ఆలూరు ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్,ప్రిన్సిపల్ గురునాథ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా 70మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా 40మంది విద్యార్థులు రెండవ రౌండ్‌కు ఎంపికయ్యారన్నారు. 40మందిలో ముగ్గురు విద్యార్థులు మంజునాథ స్వామి 4వ తరగతిలో మహబూబ్ భాషా,6వ తరగతిలో ఫర్జానా రాష్ట్ర స్థాయిలో వారి ప్రతిభను కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. వీరితో పాటు సుమలత,ఇందు,సాగరిక,సనా,వికాస్‌రెడ్డిలు ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్‌ను సొంతం చేసుకున్నారు. అలాగే మనోజ్ సిల్వర్‌మెడల్,సుమలత బ్రోంజ్ మెడల్‌ను సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా,నిర్మల,ఝాన్సీ,నిరోషణ,గౌతమి, రేవతి, పద్మ,సువర్ణ,సీతాపతి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 14 ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ కిరణ్‌కుమార్**

**ఆదోనిలీగల్, జూలై08, ప్రభాతవార్త;** ఈనెల 14వ తేదీన ఆదోని పట్టణంలోని సాష తల్లిబిడ్డల నర్సింగ్ హోంలో ఉచిత వైద్యశిబిరం (ఉచిత సంతాన సాఫల్యత) శిబిరం నిర్వహిస్తున్నట్లు సాష నర్సింగ్ హోం అధినేత డాక్టర కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో ప్రభాతవార్తతో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలు సంతానం లేక అల్లాడుతూ సతమతమవుతున్న దంపతులకు ఇదొక సువర్ణావకాశమన్నారు. భార్యా భర్తలకు ఉచిత ఓపీ కౌన్సెలింగ్, స్కానింగ్‌లు నిర్వహిస్తామన్నారు. భార్య భర్తలకు ఇరువురిని పరీక్షించి వీర్యం విశ్లేషణ పరీక్షపై 50 శతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరానికి ప్రముఖ స్త్రీ, ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ సి.ఆర్.రేష్మ హాజరవుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల సంతానంలేని దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్‌కేడీ కాలనీ జీరో రోడ్‌లో ఉన్న సాష నర్సింగ్ హోంలో (సాయి కాలేజీ పక్కన) ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు సూచించారు.

## వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

**పాములపాడు, జూలై 8, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని నందికోట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్ధి వెంకటస్వామి, వైసీపీ నియోజకవర్గ నాయకులు దారా సుధీర్‌లు అన్నారు. సోమవారం వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా పాములపాడులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందించిన ఏకైక నాయకుడు వైయస్‌ఆర్ అని కొనియాడారు. వైయస్‌ఆర్ హయాంలోనే పేదల సంక్షేమం, రైతులకు అన్నివిధాలుగా అండగా నిలిచారని గుర్తుచేశారు. వైయస్‌ఆర్ ఆశయాలకు అనుగుణంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో వైసీపీ నాయకులు చౌడయ్య, శివలింగం, రామలింగేశ్వర్‌రెడ్డి, మాలిక్, స్వామిదాసు, బాలసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ

**నందికొట్కూరు,జూలై 8,ప్రభాతవార్త:** ప్రతి రోజు ఎక్కడో ఒక చోట జరుగుతున్న ద్విచక్ర వాహనాల రెడ్డు ప్రమాదాలపై మండల లీగల్ సర్వీసు కమిటీ నందికొట్కూరు వారు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారులలో జరిగిన ఈ ర్యాలీలో సోషల్ వర్కర్ డి.శోభారాణి మాట్లాడుతు ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే ట్రాఫిక్ నిభంధనలు పాటించాలని, అతివేగం తగ్గించి వాహనాలు నడపాలని, మీరు ప్రమాదాలకు గురి అయితే మీ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని కావున సమాజ శ్రేయస్సు దృష్ట్యా ట్రాఫిక్ నిభంధనలు పాటిస్తు మీ క్షేమంతో పాటు ప్రజల క్షేమం కూడా ఆలోచించాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**జూపాడుబంగ్లా,జూలై 8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ఎరువుల, పురుగు మందుల దుకాణాలను సెంట్రల్ టీమ్ వారు ఆకస్మిక తనిఖీలలో బాగంగా సోమవారం పలు దుకాణాలను తనికీ చేశారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని కారణంగా స్టాక్ అమ్మకాలు నిలిపివేయాలని వాటి విలువ రూ.1,19,400లు, పురుగు మందులకు సంభంధించి రూ.50791లు అమ్మకాలు నిలిపి వేసినట్లుగా వారు తెలిపారు. అనుమతులు లేని మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని అధికారులు డిడిఏ సుబ్రమణ్యం, విజిలెన్స్ సిఐ సునీల్‌కుమార్, టెక్నికల్ ఏఓ కళ్యాణ్‌కుమార్, ఏఓ బి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజన్న 75వ జయంతి వేడుకలు

**నందవరం, జూలై 8, ప్రభాతవార్త:** దివంగత నేత, రైతు శ్రేయస్సు కోరే రైతుల అభిలాషి, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నందవరం మండల కన్వీనర్ జై శివారెడ్డి గౌడ్, కనకవీడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, హాలహర్వి మాజీ సర్పంచ్ రామకోటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డిలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యెదుగూరి సందింటి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయనా న్నరు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్స్‌లు ప్రజలకు ఎంతగానో సేవలు అందిస్తున్నాయనా న్నరు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. అదేవిధంగా మాచాపురం, ఇబ్రహింపురం, కైరవాడి, నాగలదిన్నె, చామలగుడూరు, పొనగలదిన్నె, జగ్గాపురం, దర్మపురం, బాపురం, పూలచింత గ్రామాల్లో రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

## బిసి ప్రీమిటిక్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలి

**ఆదోని,జూలై 8,ప్రభాతవార్త :** బిసి ప్రీమిటిక్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ హాస్టల్ సీటు కోసం దరఖాస్తు చేసుకుని దాదాపుగా నెలరోజులకుపైగా అవుతుందని ఇంతవరకు విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించకపోవడం చాలా భాదాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బిసి హాస్టల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గతంలో మీడియాతో మాట్లాడుతూ బిసి ప్రీమిటిక్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు వారంరోజుల్లో హాస్టల్ వసతి కల్పిస్తామని చెప్పారు దాదాపు నెలరోజులు అవుతున్నా వసతి కల్పించకపోవడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి స్పందించి విద్యార్థినీలకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గౌస్,శశిధర్,మోహన్,నాగరాజు,అమ్రేష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత వైఎస్సార్ జయంతి

**ఆస్పరి,జూలై 8,ప్రభాతవార్త**

జననేత ఆరోగ్య ప్రధాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక వైఎస్సార్ కాలనీ నందు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేష్ అన్న ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ అని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరంతరం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆరోగ్యశ్రీ సృష్టికర్త స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు హరికృష్ణ,సర్పంచ్ వెంకటేష్,ఎంపిటిసి రాధాకృష్ణ,మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మహానంది, నాయకులు రాజన్న,రంగన్న,మోహన్,శివారెడ్డి,తెవుల ప్రకాష్ యాదవ్,మసాల ప్రకాష్,శివ,లక్ష్మన్న,ఓంకార్‌రెడ్డి,తలారి సూరి,వెంకటేష్,ఉసేని,రంగన్న,వీరన్న,చంద్ర, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపిని కలిసిన టిడిపి నాయకులు

**తుగ్గలి,జూలై 8,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో టిడిపి కార్యాలయం నందు కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును రాతన టిడిపి నాయకులు మనోహర్ చౌదరి,తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ,మై రాముడులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. అలాగే పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు సహకారంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరడం జరిగిందన్నారు.

## ఉపాధ్యాయుల జీ(వి)తాల పరిస్థితి ఇంకా మారలేదు..!

**ఆలూరు,జూలై 8,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా సాంఘీక సంక్షేమ గురుకులాల ఉపాధ్యాయుల జీ(వి)తాల పరిస్థితి ఇంకా మారలేదని గురుకుల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద పిల్లలకు విద్యభోదించే గురుకుల ఉపాధ్యాయులకు మే నెల జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడు బడ్జెట్ విడుదల అయితే తప్ప జీతాలు విడుదల కావని అధికారులు చెబుతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేసి సాంఘీక సంక్షేమ ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వాలని కోరారు.

## నిరంతరం పేదవాడి కోసం ఆలోచించిన మహనీయుడు వైఎస్సార్

**దేవనకొండ,జూలై 8,ప్రభాతవార్త :** నిరంతరం పేదవాడి కోసం ఆలోచించిన మహనీయుడు వైఎస్సార్ అని వైసిపి ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్,జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి,ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేష్‌లు అన్నారు. సోమవారం మహానేత దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా దేవనకొండలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రధాత,104,108 సేవలు,రైతులకు ఉచిత కరెంటు,ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి భర్త లుముంబా,నిజాల్‌రెడ్డి,దివాకర్ నాయుడు,హంపిరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,జేసిఎస్ మండల కన్వీనర్ రాజారెడ్డి,కబీర్, ప్రతాప్,చంద్రన్న, రంగన్న,పరమేష్,వెంకట్‌రెడ్డి,పులి నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు

**హొళగుంద,జూలై 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,ఎంపిపి భర్త హనుమప్ప,ఎస్‌కె గిరిలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి వైఎస్సార్ అన్నారు. ఆరోగ్యశ్రీ,108,104సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనన్నారు. పింఛన్,రైతు రుణమాఫీ,జలయజ్ఞం,రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వైఎస్సార్ నిలిచారన్నారు. ప్రజల కష్టాలు కడతేర్చి జనం గుండెల్లో నిలిచి అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పాలించి రేపటి తరాల ఉన్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిందన్నారు. పేదప్రజల కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాబోయే 2029ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు రామకృష్ణ,యువనాయకుడు భాషా,మధు,రఫిక్,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

**కానరాని ఎంపిపి,ఎంపిటిసిలు :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల్లో ఎంపిపి,ఎంపిటిసిలు పాల్గొనకపోవడంతో పలువురు ఎందుకు పాల్గొనలేదని ఆశ్యర్యం వ్యక్తం చేశారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**ఆలూరు,జూలై 8,ప్రభాతవార్త**

ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్,కోకన్వీనర్,సీనియర్ నాయకులు చిన్న ఈరన్న,మాదన్న,వీరేష్,కొట్టాల రాజు,పెట్రోల్ బంక్ కిషోర్‌లు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారన్నారు. ఆరోగ్య శ్రీ,108,వృద్దాప్య పెన్షన్,జలయజ్ఞ,రైతు రుణమాఫీ కార్యక్రమాలు చేపట్టి పేదప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు నాగేంద్ర,దేవరాజు,రామలింగ,కొట్టాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**పాములపాడు, జూలై 8, ప్రభాతవార్త:** మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని కర్నూలు జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి విజయ్‌కుమార్ అనా న్నరు. సోమవారం అంతర్జాతీయ సహాకార దినోత్సవం-మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా వేంపెంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సహాకార సంఘం కార్యాలయ అవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డిజిఎం ఉమా మహేశ్వర్‌రెడ్డి, ఆత్మకూరు కెడిసిసి బ్యాంకు మేనేజరు పులిరాజు, బ్యాంకు సూపర్‌వైజర్ మహమ్మద్ రసూల్, సొసైటి కార్యదర్శి శంకర్ గౌడ్, వడ్డె శ్రీనివాసులు, బహుదూర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ వై.యస్.ఆర్.కు ఘన నిశాళీ

**వెలుగోడు,జూలై 8,ప్రభాతవార్త:** పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సంధర్బంగా శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి సోమవారం వైకాపా కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళి వై.యస్.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వై.యస్.ఆర్.చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న జరిగే దేశవ్యాప్త కార్మికుల ధర్నాను విజయవంతం చేయండి

**ఆదోనిలీగల్, జూలై08, ప్రభాతవార్త;** ఈనెల 10వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని అంగనన్‌ఆడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు సోమవారం సీడీపీఓ కాఆ్యలయంలో సీడీపీఓకి వినతి పత్రం అందించారు. అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, సీఐటీయూ మండలాధ్యక్షులు రామాంజనేయులు, ప్రాజెక్టు రూరల్ అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడారు. అంగనన్‌ఆడీల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, అంగనన్‌ఆడీ సంస్థను బలోపేతం చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులను పంపిణీ చేయాలని, అంగన్‌వాడీ బలోపేతం చేయడానికి బడ్జెట్ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. ఈనెల 10వ తేదీన సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సోమక్క, లలిత, కరుణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

**కర్నూలు విద్య, జూలై 8, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ళల్లో పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదలచేసి ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, కార్యదర్శులు అబ్దుల్లాలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా వున్న ఎస్సీ, బిసి సంక్షేమ హాస్టళ్ళల్లో 11 నెలలుగా మెస్ బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు హాస్టల్ వార్డన్‌లు మెను ప్రకారం అందించలేకపోతున్నారన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు 4 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు రాకపోవడంతో విద్యార్థులు రోజువారి వినయోగించే వస్తువులు కొనడానికి చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొర వసతులతో కూడిన ప్రైవేట్ భవనాలలో తలదాచుకుంటున్నారన్నారు. వీటిలో సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు త్రాగునీరు లేక నరకయాతన పడుతున్నారన్నారు. ప్రభుత్వ భవనాల్లో కూడ కొన్ని వసతి గృహాలు (కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, గుడూరు) శిథిలావస్థకు చేరుకున్నాయి. అన్నివసతులతో కూడిన నూతన భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న (వంటమనిషి, కమాటి, వాచ్మెన్) పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు అమర్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగతనేతకు ఘననివాళి

**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి ఎంపిపి నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, బాబుల్‌రెడ్డి, చంద్రారెడ్డి, ముర్తుజావలి, ఖాజా ఉసేన్‌ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి వైఎస్సా ్సర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం వైఎస్సా ్సర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వైఎస్సా ్సర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. పేదల పక్షపాతి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన డాక్టర్ వైఎస్సార్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక శేషారెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, నాయకులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత వైఎస్సార్

**చాగలమర్రి, జూలై 8, ప్రభాతవార్త:** మరుపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు కొనియాడారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దమకానం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఇంటిలో ఆయన ఫోటో పెట్టుకునే విధంగా ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలిచిపోయారన్నారు. తండ్రి బాటలోనే ఆయన వారసత్వాన్ని పొంది తండ్రి బాటలోనే ఆయన ఆశయాలను కొనసాగించేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రిగా సేవలు అందించారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజలకు అండగా నిలబడి పరిపాలన ఎంతో గొప్పగా సాగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, వైసీపీ మండల యూత్ అధ్యక్షులు పెయింటర్ షరీఫ్, నాయకులు ఖాదర్ బాషా, గణేష్‌రెడ్డి, జాబీర్, మాబు సున్నా, రామసుబ్బారెడ్డి, బురానుద్దీన్, రాముడు, బాబుల్‌రెడ్డి, శ్రీను, సుబ్బరాయుడు, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## గూటుపల్లె చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి

**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూటుపల్లె చెరువును రిజర్వాయర్‌గా మార్చి రైతులతోపాటు ప్రజలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అలాగే కరువు డబ్బులు అందని రైతులకు వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో గౌరవాధ్యక్షులు నీలి వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం పూర్తిగా వర్షాధారమైందని ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు ఎన్నో ఏళ్లుగా అందని ద్రాక్షగా మారినా నేటి నాటి పాలకులు ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా గూటుపల్లె చెరువుకు పై భాగాన వెళ్లేటటువంటి హంద్రీనీవా కాలువ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా గూటుపల్లె చెరువును నింపి రిజర్వాయర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. దీని వల్ల పంట పొలాలతోపాటు వ్యవసాయ బోర్లకు భూగర్భ జలం పెరుగుతుందన్నారు. పలు గ్రామాల్లో తాగు, సాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. దీని పై ప్రభుత్వం దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. కరువు మండలంగా ప్రకటించి కేవలం కొంత మంది రైతులకు మాత్రమే సంబంధిత కరువు డబ్బులు చెల్లించడం జరిగిందని మిగిలిన వారికి తక్షణమే వారి బ్యాంకు అకౌంట్లల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కరువు మండలంగా గుర్తించిన మండలంలోని దేవాలయ భూములను కౌలుకు తీసుకున్న రైతుల కౌలును దేవాదాయశాఖ రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌కు రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో రైతు సంఘం మండల కార్యదర్శి పి.రాంమోహన్, రామచంద్రుడు, సర్వోత్తమరెడ్డి, అనిల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయలో
## వైయస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్

**కొలిమిగుండ్ల, జూలై 8, ప్రభావార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసిన ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి. అనంతరం కడప జిల్లా ఇడుపులపాయకు వెళ్లి వైయస్ ఘాట్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ప్రజల మనస్సులు దోచుకున్న వ్యక్తి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల వైఎస్సా ్సర్ కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, హనుమంతుగుండం రామిరెడ్డి, రాజారెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, మొబ్బు శివారెడ్డి, డీలర్ వెంకటరామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎస్టీయు లక్ష్యం

**చాగలమర్రి, జూలై 8, ప్రభాతవార్త:** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎస్టీయు లక్ష్యమని ఎస్టీయు రా ష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్‌లు తెలిపారు. ఎస్టీయు మండలశాఖ అధ్యక్షులు మస్తాన్‌బాషా, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర ంలో సోమవారం మండలంలోని చింతలచెరువు, చిన్నవంగలి, పెద్దవంగలి, స్థానిక చాగలమ ర్రి పట్టణంలోని బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో, జిల్లా పరిషత్ పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 117 వల్ల ప్రాథమిక విద్య వ్యవస్థ నిర్వీర్యమైందని ఆ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ప్రాథమిక విద్యావ్యవస్థకు ప్రాణం పోయాలన్నారు. గత రెండు నెలలుగా కేజీబీవీ ఉపాధ్యాయులకు జీతాలులేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత ఐదు సంవత్సరాలుగా ఉన్న డీఏ బకాయిలను, 11వ పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రూ.30వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని వాటిని వెంటనే చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఏపీజీఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, పీఎఫ్ బకాయిలు, సరెండర్ లీవ్స్ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలన్నారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు తగినంత మంది ఉపాధ్యాయులులేక విద్యబోధన కుంటుపడుతుందని కావునా ఉపాధ్యాయుల బదిలీలు, అంతర్‌జిల్లాల బదిలీలు జరిపి డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయలేదని వెంటనే అకాడమిక్ కా ్యలెండర్‌ను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, ఆర్థిక కార్యదర్శి మహబూబ్ ఉసేన్, ఎస్టీయు నాయకులు నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, సురేశప్ప, కృష్ణశాస్త్రి, శ్రీనివాసులు, తిరుమలదాసు, నిరంజన్ కుమార్, వెంకటప్రసాద్, వినయ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంధి సమయం చూసి దొంగలు హల్‌చల్

**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్త:** అధికారులు బదిలీల సమయంలో సంధి సమయం చూసి దొంగలు హల్‌చల్ చేయడం బేతంచెర్ల మండలంలో అనవాయితీగా మారింది. గతంలో పోలీస్ అధికారులు విధులు నిర్వహిస్తున్నవారు బదిలీల పై వెలుతున్నారన్న వార్తలు వినిపించగానే వరుస దొంగతనాలు జరగడం జరిగింది. అలాగే నూతన అధికారులు బాధ్యతలు చేపడతారన్న సమయంలోను దొంగతనాలు జరిగిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఇందులో భాగంగానే ఏమోగాని ఇటీవల వరుస దొంగతనాలు మొదలవ్వడంతో పట్టణ ప్రజలు బేజార్ చెందుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతనెలలో ఏకంగా ట్రాక్టర్‌నే గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు. ఈ సంఘటనను చేధించేలోగానే ఈనెల 6న పట్టణంలో పట్టపగలే వర్క్‌షాప్ వెంకటరమణ అనే ఇంటిలో గుర్తు తెలియని దుండగులు పడి ఎనిమిదిన్నర తులం బంగారు, రూ.1.30లక్షల నగదును దొంగిలించుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ సంఘటన జరిగి రోజు గడవక ముందే అయ్యప్పగుడిలో దొంగలు పడడం ఏకంగా దేవతల పంచలోహ విగ్రహాలనే దొంగిలించడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఉన్న పోలీస్ అధికారులు బదిలీ పై వెలుతున్నారన్న వార్తలు వినిపిస్తుండడం, నూతన అధికారులు త్వరలో బాధ్యతలు చేపడతారన్న వార్తలు వినిపిస్తుండడంతో సంధి సమయం చూసి దొంగలు హల్‌చల్ చేయడం మొదలు పెట్టారని చర్చలు ఊపందుకున్నాయి. ఏది ఏమైనా అధికారులు దొంగతనాలను నియంత్రించడం పై దృష్టిసారించాలని పట్టణవాసులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యాశాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు

**నంద్యాల విద్య, జూలై 8, ప్రభాతవార్తః** రాష్ట్రంలో విద్యాశాఖ ప్రక్షాళనకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపటాటరు. ఇందులో భాగంగా ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టరుగా ఉన్న వై రాఘవరెడ్డిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తు సోమవారం పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ జీఓనం.283 జారీచేశారు. ఆర్జేడి రాఘవరెడ్డిపై పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అతను చేసిన అవినీతి అక్రమాలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అతనిపై ఓ అధికారిని విచారణ చేయమని అదేశించారు. విచారణ పూర్తికాకముందే విద్యాశాఖ ఆర్జేడిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఆయన స్థానంలో కర్నూలు జిల్లా విదా ్యశాఖాధికారి కె సామ్యూల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి అదేశాలు జారిచేశారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమతంగా ఉండండి
## - డాక్టర్ పవన్‌కుమార్

**ఆత్మకూరు జూలై08,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి తప్పని సరిగ్గా ఆరోగ్య జాగ్రత్తలు పాటించే విదంగా ముందుకు వెళ్లాలని బైర్లూటి ప్రాథమిక వైద్యాధికారి పవన్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్యామీలి డాక్టర్ పోగ్రామ్‌పై అవగాహన కలి ్పంచారు. ఈ సందర్బంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల నిర్లక్ష్యం చేస్తే డైయేరియా, మలేరియా, టైపాయిడ్ వంటి విష జ్వరాలు సంభవించే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ప్రజలు తప్పని సరిగ్గా కాచి చలార్చి, వడ పోసిన నీటిని సేవించాలన్నారు. చేతుల పరిశుభ్రత పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అపరిశుభ్రంగా ఉంటే వాంతులు, విరేచనాలు, జ్వరం మొదలైన లక్షణాలు ప్రజలను పట్టి పీడిస్తాయని తెలిపారు. విష జ్వరాలు ఆరోగ్య జాగ్రత్తల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ మస్తాన్నయ్య, సిహెచ్‌ఓ శివకుమార్, ఆరోగ్య కార్యకర్త బాస్కర్, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు గోనెగండ్ల పంచాయతీ మార్కెట్ వేలం పాటలు

**గోనెగండ్ల జూలై 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని సంతమార్కెట్,కమేళా, బండిమెట్టల వేలం పాటలును బుధవారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సతీష్ తెలిపారు.బుధ వారం ఉదయం 10గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొనే వారు పంచాయతీ కి రూ.20వేలు డిపాజిట్ చేయాలని అలాగే పంచాయతీలో బకాయిలు ఉండరాదని వారు తెలిపారు.కావున వేలం పాటలో పాల్గొనే వ్యక్తి పంచాయతీలో బకాయిలు లేకుండా చూసుకోవాలని కోరారు.ఈ సమావేశం నందు శానిటరీ ఇన్స్‌పెక్టర్ మలాంగ్,సుభాన్,అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**కోడుమూరు,జులై 8, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక వైకాపా కార్యాలయంలో ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా కోడుమూరు జడ్పీటీసీ బరుసు రఘునాథ్‌రెడ్డి వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు వైఎస్సా ్సర్ అమర్ రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కోడుమూరు వైకాపా కన్వీనర్ బి.రమేష్ నాయుడు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలోనే ఉమ్మడి రాష్ట్రాలల్లో అనేక ఆర్ధిక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. పేద ప్రజల జీవితాలల్లో వెలుగు నింపేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు జీతూరి ప్రవీణ్ కుమార్,రవికుమార్‌రెడ్డి,రాజా రమేష్,లింగమయ్య,రాఘవేంద్ర, లింగమూర్తి,డిష్ రవి,బుజ్జిరెడ్డి,కట్టెల శ్రీను,సి.బి కర్ణ,వీరన్న,మాసుం,హనుమంతు,పరమేష్,వీర,ముధు గిడ్డయ్య,సూరి ,సుంకన్న,మాదులు,సూరి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు

**గూడూరు,జులై 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరులో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయ కర్త,అసెంబ్లీ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,ఆదిమూలపు సతీష్‌లు స్థానిక వైఎస్సార్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సా ్సర్ జయంతి సందర్భంగా కేకును కట్ చేశారు. కట్ చేసిన కేకును వైకాపా కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు వైఎస్సా ్సర్ అమర్ రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సా ్సర్ సాధించిన ఘన విజయాలను గూరించి గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జులపాల వెంకటేశ్వర్లు,అస్లాం,లక్ష్మన్న,ఖలీల్,టీచర్ కిషోర్,నందకిశోర్,డ్రైవర్ మద్దిలేటి,దస్తగిరి,విజయుడు,బజారి, కలాం,షబ్బీర్,ఎల్.వెంకటేశ్వర్లు,పత్తి రంగడు,శ్రీను,కొండగిరి,గిడ్డయ్య,ప్రభాకర్,పాముల శివ,హబీబ్, దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో 'రాజ'శేఖరుడు సుస్థిర స్థానం..

**కోసిగి, జూలై 8, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలతో మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైకాపా మండల నాయకులుఅన్నారు. సోమవారం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని మండల కేంద్రమైన కోసిగిలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వైఎస్‌ఆర్ సర్కిల్‌లో ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపిపి లవకుశ ఈరన్న, వైఎస్సా ్సర్ సీపీ మండల అధ్యక్షులు బెట్టప్పగౌడ్, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహాంతేష్‌స్వామి, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మలు పాలాభిషేకం చేసారు..నిండు పాల బిందెలతో అభిషేకం చేసి అనంతరం మంచినీటితో విగ్రహాన్ని జలాభిషేకంతో పూలమాలలు వేసి నివాళ్లులుఅర్పించారు..ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్‌రెడ్డి రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టి అనేక ప్రజా సంక్షేమ పథకాలు అందించారన్నారు. అందుకే ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషిచేయాలన్నారు. వైయస్‌ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. అందుకే ఆయన బాటలో అతని తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూడా గత ఐదేళ్ల పాటు రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తు ముందుకు వెళ్లారని తెలిపారు.వైయస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి వ్యక్తి యుగానికి ఒక్కరు ఉంటారని, ఎన్ని సంవత్సరాలైనా ఆయనను ప్రజలు ఎప్పుడూ స్మరించుకుంటారన్నారు. అంతకు ముందుగా శ్రీఆంజినేయ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేసారు..ఈ కార్యక్రమంలో నాయకులు నాడిగేని నాగరాజు, నాడిగేని వీరేష్, దొడ్డినరసన్న, కాంట్రాక్టర్ బసిరెడ్డి, తుమ్మిగనూరు సర్పంచ్ వారం ఈరన్న, జంపాపురం సర్పంచ్ అహరాన్, బుల్లి నరసింహులు, కామన్‌దొడ్డి మాజీ సర్పంచ్ కెయినరసింహులు, వందగల్లుకాల్వ లక్ష్మన్న, నేలకోసిగి పశువుల లక్ష్మన్న, ముకుంద కృష్ణమూర్తి, శంశుద్దీన్, రహీమ్, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు
## పిల్లలకు 60శాతం రాయితీ ఇవ్వాలి..

**కోసిగి, జూలై 8, ప్రభాతవార్త :** అక్రిడియేషన్‌తో సంబందం లేకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు చదువులో 60 శాతం ఫీజు రాయితీనివ్వాలని కోరుతూ కోసిగి జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) కోసిగి మండల శాఖ అధ్యక్షులు అనుమేష్ ఆధ్వర్యంలోసోమవారం స్థానికి ఎంఈవో-2 నాగేశప్పకు వినతి పత్రాన్ని అందించారు..జాప్ జిల్లా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్‌కుమార్ యాదవ్, సునీల్‌ల ఆదేశాల మేరకు జిల్లా నాయకులు విజయకుమార్, కొమ్మురామన్న, జిల్లా కార్యదర్శి ఎం.సీ ఈరన్నలసమక్షంలో మండలశాఖ నాయకులు ఈ వినతి పత్రంను అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు పిల్లలకుకార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో 60 శాతం రుసుము రాయితీని అందించేలా అధికారులు చొరవ చూపాలన్నారు.. ముఖ్యంగా జర్నలిస్టులు ఉద్యోగులు కాదని ఏదో సమాజ సేవ కోసం పత్రిక రంగంలో పనిచేస్తున్నారని, వీరి కోసం ప్రభుత్వం స్పందించివెంటనే ఫీజు రాయితీని అందించే కృషి చేయాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో జాప్ తాలుకా, మండల నాయకులుకొర్వి గోపాల్, నీలి వీరేష్, మల్లికార్జున, నాగేష్, సిద్దారెడ్డి, పూజారి శ్రీనివాసులు, పులుసు గోపాల్, విజయ్, ఖాదర్‌బాష,తదితరులుపాల్గొన్నారు..

## పేదోళ్ల మనస్సును
## గెలుచుకున్న రాజశేఖరరెడ్డి

**కోవెలకుంట్ల, జూలై 8,ప్రభాతవార్త :** స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి పేదోళ్ల మనస్సులను గెలుచుకున్న ఏకైక నాయకుడిని మేజరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని అయన విగ్రహానికి పూలమాల వేసి అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చిక్కెపల్లి ప్రసాదరెడ్డి గువ్వల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 293365 విలువ చేసే పరుకు
## తాత్కాలికంగా నిలిపి వేత

**కోవెలకుంట్ల, జూలై 8,ప్రభాతవార్త :** పట్టణంలోని ఎరువులు,విత్తనాలు, క్రిమిసంహారికి మందుల దుఖానాలను విజిలెన్సు అదికారు అకస్మికంగా తనికి చేశారు. సోమవారము వ్యవసాయ శాఖ కమీషనరు అదేశాల మేరకు శ్రీనివాసరావు, ఎడిఎ సిద్దయ్య కోవెలకుంట్ల ఎడిఎ సుదాకరు నంద్యాల ఏవో ప్రసాదరావు అద్వర్యలలో దుఖాణానలు చెక్ చేశారు. అక్కడున్న ఉత్పత్తులకు సరిఅయిన డాక్యుమెంట్స్ చూపని కారణంగా రూ 2,93,365 ఉత్పత్తులను తాత్కాలికంగా నిలిపి వేశారు. ఈసందర్భముగా డీలర్లు అందరు అదికృతమైన నాన్యమైన ఉత్పత్తులు మాత్రమే రైతులకు విక్రయించాలని చెప్పారు.

## వికటించిన వివాహేతర సంబందము
## అత్మహత్యయత్నము చేసిన ప్రియుడు

**నంద్యాల, జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి :** వివాహేతర సంబందము వికటించడముతో వివాహిత బందువుల బెదిరింపుతో ప్రియుడు అత ్మహత్యయత్నము చేసిన సంఘటన పేరూరులో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా రుద్రవరము మండలంలోని పేరూరులో గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన మేరీ అనే వివాహితకు రజిక సమాజిక వర్గానికి చెందిన చాకలి రమణ కు గత కొంత కాలంగ వివాహేతర సంబందము నడుస్తున్నట్లు బందువులు బాదితుడు అంటున్నారు. ఈ విషయం మేరీ బందువులకు తెలిచడముతో రమణను తల్లి, అన్నను ముగ్గురిని దరకితే చంపుతామని బెదిరించినట్లు సమాచారము.దీనితో ఎలాగు వారు చంపుతారు నేనే చనిపోదామని నిర్ణయించుకును క్రిమిసంహారికి మందు తాగి అత్మహత్యయత్నము చేశాడు, దీనితో బందవులు అతనిని నంద్యాల ప్రభుత్వం అసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈసందర్భముగా బాదితుడు రమణ మాట్లాడుతు వారి నుండి తనకు ప్రాణ హాని ఉందని వారు నా జోలికి రాకుండాచూడాని నాకు ఏమి జరిగిన వారిదే బాద్యత అంటు విలేకర్ల ముందు వాపోయారు.తాను అక్కడిగానికి అఊరకి గాని వెళ్లను దూరంగా వెళ్లి నా బ్రతుకు నేను బ్రతుకుతానని రోదించాడు.

## లారీ మోటర్ సైకిల్ ఢీ

**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోడల్ స్కూల్ వద్ద లారీ మోటర్ సైకిల్ ఢీకొని బోయ వెంకటరాముడు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ శివశంకర్ నాయక్ సోమవారం తెలిపారు. వివరాల మేరకు శంకరాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటరాముడు మోటర్ సైకిల్ పై బేతంచెర్ల వైపు వస్తుండగా కర్నూలు వైపు వెలుతున్న లారీ ఢీకొనింది. దీంతో వెంకటరాముడు తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున ్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**గడివేముల, జూలై08, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామానికి చెందిన రాంపోగు నాగమద్దిలేటి(44) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామానికి చెందిన రాంపోగు నాగమద్దిలేటి లారీ డ్రైవర్గఆ పనిచేసేవాడు. షుగర , బీపీ వ్యాధులు ఉండడంతో ప్రతిరోజూ తాగుడుకు బానిసై తన ఇద్దరి కూతుళ్లకు పెళ్లిళ్లు ఎలా చేయాలా అని ఆలోచిస్తూ జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని నిశ్చయించుకున్నాడు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువు రాంపోగు సువేదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నంద్యాల పార్లమెంట్‌ను
## ప్రగతి పతంలో నడిపిస్తా -యం.పి.శబరి



**నందికొట్కూరు,జూలై 8,ప్రభాతవార్త:** నాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల కోసం నంద్యాల పార్లమెంట్‌ను ప్రగతి పథంలో నడిపిస్తానని, అలాగే నందికొట్కూరు నియోజవర్గం అభివృద్ధిలో తేగ్గేదెలేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం గెలిచిన అనంతరం తొలిసారిగా నందికొట్కూరుకు వచ్చిన యం.పి.కి ప్రజలు ఘనస్వాగతం పలికారు. కొత్తబస్టాండు నుండి బాణాసంచా కాల్చుతు డప్పుల మోతతో పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి నెల రోజులు కూడ కాలేదని అయిన ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు 1వ తేదీన ప్రభుత్వం అందించిందని, త్వరలోనే 18 ఏళ్ళు నిండిన మహిళలకు రూ.1500 ఇవ్వడం జరుగుతుందన్నారు. డాక్టర్‌గా సేవలు అందించి రాజకీయాలలో వచ్చానని కులమత వర్గం అనేది లేకుండా ప్రతి పేదవానికి న్యాయం చేస్తానని అలాగే యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తామని ఆమె తెలిపారు. ముచ్చుమర్రిలో ఎనిమిదేళ్ళ బాలిక కనిపించడంలేదని 24 గంటల్లో పోలీసులు పట్టుకోవాలని లేదంటే మేమే రంగంలోకి దిగి వెతుకుతామని ఆమె తెలిపారు. నారా చంద్రబాబునాయుడు నాపై నమ్మకంతో పార్లమెంట్ టిక్కెట్ ఇచ్చారని ప్రజలు ఆదరించి తమ బిడ్డగా బావించి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించారని వారి ఋణం తీర్చుకోలేనిదన్నారు. నేను ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయకుంటే ముచ్చుమర్రిలో మెజార్టీ వచ్చేదా అని ఆమె ప్రశ్నించారు. నంద్యాల పార్లమెంట్ లోని సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి నిధులు తెచ్చి అభివృద్దికి కృషి చేస్తానన్నారు. అందరికి అందుబాటులో ఉంటానని ఏ సమయంలోనైన పోన్ చేసిన మీ ఆడబిడ్డగా స్పందిస్తానని యం.పి. తెలిపారు. ఆమె మాట్లాడుతుండా ఓ వ్యక్తి స్వల్ప అస్వస్థతకు గురికాగా వెంటనే ఆమె ప్రసంగాన్ని ఆపి అతనికి చికిత్సలు డాక్టర్‌గా ఆమె చిత్సలు చేశారు. దీంతో ప్రజలు ఆమెకు అభినందనలు తెలిపారు. ఫ్లెక్సీలు,జెండాలతో పట్టణం అంత పసుపు మయం అయింది.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, డా.కాకరవాడ చిన్నవెంకటస్వామి, నాగేశ్వరరావు, మురళీధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కట్టుబడి శ్రీనువాసులు, బీజెపి, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఇంచార్జీ నియామకం జరగలేదు..



**కోసిగి, జూలై 8, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీకి సంబందించి ఇంకా ఎవరికి ఇంచార్జీ బాధ్యతలను రాష్ట్ర అధిష్టానం అప్పగించలేదని జనసేన పార్టీ మండలాల సీనియర్ నాయకులు ఆరోపించారు..సోమవారం జనసేన పార్టీ నాలుగు మండలాల సీనియర్ నాయకులైనఅనుమేష్, గణేష్, యేసేబు, రామాంజినేయులు, రాజు, సత్య, చిన్న, రమేష్, మారెప్పలు స్థానిక ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో విలేకర్లసమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో విలీనమైన జనసేన పార్టీకిసంబందించి ఉపముఖ్యమంత్రి పవన్ నేతృత్వంలో తాము గత పది సంవత్సరాలుగా పార్టీలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికికృషి చేయడం జరిగిందన్నారు.. అయితే ఎని ్నకల ముందు పార్టీలోకి వచ్చిన వ్యక్తి తానే నియోజకవర్గం జనసేన పార్టీకి ఇంచార్జీగాప్రకటించుకుని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అధ్యక్ష, కార్యదర్శులను నియమించడం ఏమిటని ప్రశ్నించారు..ఎంతో వ్యయప్రయాసాలకొర్చి పార్టీనే నమ్ముకుని ఉన్న వారికి సముచిత స్థానం ఉంటుందనని, కానీ ఎని ్నకలు జరిగిన తరువాతజనసేన రాష్ట్ర అధిష్టానం ఇంకా నియోజకవర్గంలో ఇంచార్జీలను నియమించలేదన్నారు.. కానీ ఇటీవల పార్టీ కండువా వేసుకున్నవ్యక్తి సర్వం తానేనంటూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ తనను ఇంచార్జీగా నియమించాడని ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు..ఒకవేళ అధిష్టానం ఇంచార్జీ బాధ్యతలను అప్పగిస్తే లెటర్‌ప్యాడ్ గానీ, రాష్ట్ర కమిటిలో కానీ ఇంచార్జీని నియమించే ప్రక్రియ చేసేవారనికానీ ఇక్కడ మాత్రం జనసేన పార్టీ కార్యకర్తలను, నాయకులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్థించడం మంచిపద్దతి కాదన్నారు. ఇప్పటికైన నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించి ఇంచార్జీగా ఇంకా ఎవరినినియమించలేదని, ఒకవేళ ఇంచార్జీ బాధ్యతలను అప్పగిస్తే తామే పత్రిక పరంగా తెలియజేస్తామన్నారు..కావున ఎవరు కూడాబినామీ ఇంచార్జీ మాటలకు మోసపోవద్దన్నారు..ఈ సమావేశంలో ఈరన్న, రామాంజి, ఉసేని, మాదేవ, నాగరాజు, ప్రేమ్‌కుమార్,ప్రవీణ్, రాజేష్, మునిస్వామి, ఉదయ్, తదితరులు పాల్గొనా ్నరు..

## ఏపీ టెట్ కొత్త షెడ్యూల్‌లో మార్పులు ఇవే...

**నంద్యాల విద్య, జూలై 8, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే డిఎస్సీని ప్రకటించి నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించింది. అయితే సోమవారం టెట్ విధానంలో మార్పుచేస్తు కొత్తషెడ్యూల్‌ను విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈఏడాది మారి ్చలో టెట్ రాసిన అభ్యర్థుల ఫలితాలను విడుదల చేసింది. అయితే టెట్ క్వాలిఫై కానీ అభ్యర్థులు తిరిగి మరోసారి పరీక్ష రాసేందుకు అనుమతిస్తు నూతన షెడ్యూల్‌ను విడుదల చేశారు. పరీక్ష ఫీజు చెల్లింపు కార్యక్రమంలో ఇప్పటికే ప్రారంభమైన అన్‌లైన్ ధరఖాస్తులు వచ్చే నెల 3 వరకు స్వీకరించనున్నారు. అన్‌లైన్ మాక్ టెస్టు సెప్టెంబరు 19 నుంచినిర్వహిస్తారు. టెట్ పరీక్షలు అక్టోబరు 3 నుంచి 20 వరకు ఉదయం,మధ్యాహ్నం సెషన్స్‌లో నిర్వహిస్తారు. అక్టోబరు 4న ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ప్రాథమిక కీ అభ్యంతరాలపై అక్టోబరు 5 నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. తుది కీ అక్టోబరు 27న ఉంటుంది. ఈఏడాది నవంబరు 2న టెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి

**చాగలమర్రి, జూలై 8, ప్రభాతవార్త:** రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ కోరారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని మూడవ రైతు సేవా కేంద్రంలో ఆయన సిబ్బందితో వివిధ వ్యవసాయ శాఖ కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ పంటకు కావాల్సిన ఎరువులు, కలుపు, పురుగుల మందు యాజమాన్యం పై అవగాహన కల్పించాలన్నారు. పీఎం కిసాన్ లబ్దిదారుల్లో 5శాతం వెరిఫికేషన్ వెంటనే పూర్తిచేయాలని లేకుంటే వారు అనర్హులవుతారని సంబంధిత రైతులకు తెలిపి వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. సచివాలయ వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి భూసార పరీక్షలకు మట్టి నమూనాలను సేకరించాలని తెలిపారు. అనంతరం చాగలమర్రిలో మట్టి నమూనా సేకరణను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు
## మహానేత వైఎస్సార్ సేవలు మరువలేనివి

**గడివేముల, జూలై08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని పార్టీ కార్యాలయం వద్ద సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టారన్నారు. రైతులు, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు వైఎస్సార్ అని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, బొంతల మధుసూదన్‌గుప్తా, సివి.రమణయ్య, సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, టి.చిన్నన్న, కేశవరావు, రసూల్‌సాహెబ్, జయన్న, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల
## పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చాగలమర్రి, జూలై 8, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తస్లీమా సుల్తానా తెలిపారు. సోమవారం మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, మెదడువాపు, అతిసార వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఐదేళ్లలోపు పిల్లలు డయేరియా బారిన పడకుండా ఓఆర్ఎస్, జింక్ మాత్రలను వాడాలని తెలిపారు. సమీప ప్రాంతాల్లో కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఆరోగ్య కార్యకర్త వేదమణి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారములో జాప్యాన్ని నివారించండి



**నంద్యాల, జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి :** ంప్రజా సమస్యల పరిష్కార వేదికి ద్వారా స్వీకరించిన వినతులను వేగవంతముగా నాణ్యతతో పరిస్కరించాలనిప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజాకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక ్టరేట్‌లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక(పబ్లిక గ్రీవెన్సు రెడ్రసల్ సిస్టం) కార్యగ్రమంలో పాల్గొన్న జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జిలను స్వీకరించారు. జాయింట్ కలెక్టరు టి.రాహుల్‌కుమారరెడ్డి అన్ని శాఖల జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంల ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిల్లో క్షుణంగా పరిశీలించి నిర్ణత గడువులోగా పరిస్కరించాలని అదికారులను అదేశించారు. పరిస్కారించలేని సమస్యలను క్షుణంగా లబ్దిదారునిక వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పరిస్థితులల్లో బియాండడ్ ఎస్ ఎల్ఓలోకి వెళ్లకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమస య్యల పరిస్కారంలో నిర్లక్ష్య దోఱణి ప్రదరి శ్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిస్కానాకి తాను అత్యదిక ప్రాదాన్యత నిస్తానని సమస్యల సరిస్కారంలో విఫలమైతే సంబందిత అదికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు సమస్యను పరిస్కారించే విదానాన్ని తాను లోతుగా పరిశీలస్తానని అర్జిదారునికి ఇచ్చిన ఎండార్స్మెంట్ స్పష్టంగా అర్థమయ్యే విదముగా ఉండాలన్నారు. నిర్ణత గడువు దాటి అర్జిలు ఎందుకు వెళ్తున్నాయని మండల కార్యాలయాల్లో ఏమి పనులు జరుగుతున్నాయని అమె ప్రశ్నిస్తూ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్తె ఉపేక్షించేది లేదని కలెక్టరు తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్సు రెడ్రసల సిస్టంకు భూ సమస్యలకు సంబందించిన దరఖాస్తులే అదికముగా వస్తున్నాయని క్షే త్రస్థాయిలో విఆర్ఓ,మండల స్థాయిలో వ్యవస్థ సరిగా పని చేయడము లేదనే విషయం వ్యక్తమవుతుందన్నారు. జిల్లాకేంద్రానికి అదికముగా వినతులు వస్తున్నాయంటే మండల డివిజన్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకము లేదా అని అమె ప్రశ్నించారు. పనితీరు మెరుగుపరచుకొనిఒ జిల్లా కేంద్రానికి అయా మండల తహశీలుదార్లు,యంపడిఓలు అర్డిఓలు అన్ని ప్రభుత్వ సెక్టార్ల అదికారులుప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిస్కార మార్గాలు చూపాలని కలెక్టరు అదేశించారు. ప్రజా సమస్యల వేదికలో వినతులుదొర్నిపాడు మండలంల క్రిష్టిపాడు గ్రామానికి చెందిన స్వరూపతనకు వికలాంగుత్వ పించను కింద రూ 6000లు వస్తోందని తన కుటుంబ పోషణకు అరోగ్య పరిక్షలుకు వస్తున్న పించను మొత ్తం పరిపోవడమ్లుఏదని తనకు రూ 15000ల పించను మంజూరు చేయించాగలరని కోరుతూ కలెక్టరు దరఖాస్తు సమర్పించారు.సరివెళ్ల మండలము బోయలకుంట్ల గ్రామ నివాసుడు వెంకటేశ్వర్లు సర్వే నెంబరు 513విస్థీర్ణం 2.87 ఎకరాల పొలం ఉందని పక్క సర్వేనెంబరు గల వ్యకు ్తలు కొంత స్థలం అక్రమించుకుంటున్నారని మండల సర్వేయరుతో కొలతలు కొలిపించి తనకు న్యాయం చేయగలని కోరుతూ కలెక్టరు వినతి పత్రము అందించారు.నంద్యాల పట్టణంలో తెలుగు పేట నివాసితుడు మహేష తనకు వికలాంగత్వ పించను పొందతున్నానిన నిరుద్యోగినైన తనకు ఉపాది కల్పించాలని కోరుతూ దరఖాస్తును కలెక్టరుకు సమర్పించుకున్నారు.ఇంకా ఈకార్యక్రమయంలో 1213 మంది అర్జిదారులు తమ సమస్యల పరిస్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జిలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన ఎస్ఎల్ఏ లోగా పరిస్కారించాలని సంబందిత అదికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టరు అదేశాలు జారీ చేశారు.

## చట్టపరిధిలో న్యాయం చేస్తాం

-పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 89 ఫిర్యాదులు



**నంద్యాల క్రైం, జూలై 8, ప్రభావార్తః** జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయజి జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీకార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి విచే ్చసిన ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విచారణచేసి చట్టపరిధిలో న్యాయం చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ముందుగా సంబంధిత పోలీస్ అధికారులతో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులు పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సంబంధిత అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల ఆస్తిపంపకాల్లో మనస్పర్థలు మొదలైనవి ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సిఐ రవీంద్ర, సూర్యమౌళి, ఎస్సీ సిసి నాగరాజులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమీక్ష

**కొలిమిగుండ్ల, జూలై 8, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బెలుం గుహాల వద్ద సోమవారం రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నిగ్రామాల టిడిపి నాయకులతో, కార్యకర్తలతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్య క్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న కంటైనర్...తృటిలో తప్పిన ప్రమాదం



**వెల్దుర్తి,జులై8,ప్రభాతవార్త :** వెల్దుర్తి హైవేపై నార్లాపురం బస్‌స్టేజి వద్ద కర్నూలు వైపుకు ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక ్టర్‌ను వెనుక నుంచి కంటైనర్ ఢీకొన్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది.దీంతో ట్రాక్టర్ బోల్తాపడగా కంటైనర్ డివైడర్‌ను ఎక్కింది.అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయ్యింది.ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయినట్లు తెలిసింది.హైవేపోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

## భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**కర్నూలుకలెక్టరేట్, జూలై 8, ప్రభాతవార్త:** భాష్యం పాఠశాలల సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలోని బాలాజీ నగర్ భాష్యం పాఠశాల వారు వనమహోత్స వ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ కుసుమ, ప్రధానోపాధ్యాయురాలు సఖ్యత మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఏపీ క్యాంప్‌లో ఎస్పీ ప్రభు కుమార్ మరియు డీఎస్పీ మహబూబ్ బాషాల ఆధ్వర్యంలో వనమహోత్సవాని న్ని నిర్వహించారు. ఎస్పీ ప్రభుకుమార్ పిల్లలచే మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత నేటి తరం పిల్లల పై ఉందని ప్రస్తుతం వాతావరణ కాలుష ్యంతో సగటు జీవితం ఎన్నో అనారోగ్య కారణాలతో ఇబ్బందులకు గురవుతున్నారని ఇందులో భాగంగా ప్రతిఒక్కరు కూడా మొక్కలను నాటి భవిష్యత్తు తరాలకు సూ ్ఫర్తిదాయకంగా నిల వాలని మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తులో చెట్లుగా మారి పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు.

## తైక్వాండో పోటీల విభాగంలో నంద్యాల పోలీస్‌కు మెడల్



**నంద్యాల క్రైం, జూలై 8, ప్రభాతవార్తః** అస్సాంలో గౌహతి పట్టణంలో 9వ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ జాతీయ పోటీలు జూన్ 24 నుంచి 30వ తేది వరకు జరిగిన తైక్వాండో పోటీలు జరిగాయని ఇందులో పురుషుల కరాటే పెన్కాక్‌సిలాట్ అండ్ తైక్వాండో మొదలగు విభాగాల్లో జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ తరుపున 16 మంది పాల్గొనడం జరిగిందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఇందులో నంద్యాల జిల్లా త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ నుండి ఎస్ ఫర్హాతుల్లా తైక్వాండో విభాగం నందు పాల్గొని బ్రోంజె మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మెడల్‌తో పాటు ప్రశంసపత్రం, క్యాష్ రివార్డును చేతులమీదుగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్పీ సిసి నాగరాజు, త్రీటౌన్ సిఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్అధికారులు అదృశ్యమైన బాలికను వెతికి తల్లిదండ్రులకు అప్పకించాలి - ఎంపి బైరెడ్డి శబరి



**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త :** అదృశ్యమైన బాలికను వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించాలనీ నందికొట్కూరు సిఐ, ముచ్చుమర్రి ఎస్ఐలకు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు.ఎల్లాల గ్రామానికి చెందిన బోయ చిన్న మద్దిలేటి, కూతురు వాసంతి (8) ఆదివారం అదృశ్యమైంది. బాలిక ఆచూకి తెలియకపోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీస్‌లకు పిర్యాదు చేయడంతో పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఎంపిగా ఎంపికైన డాక్టర బైరెడ్డి శబరి సోమవారం ప్రథమంగా నందికొట్కూరుకు వచ్చిన సంద ర్భంగా ఎల్లాల గ్రామంలో బాలిక అదృశ్యమైన సమాచారం ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి తెలియడంతో హుటాహుటీన ఎల్లాలకు వెళ్లి బాలిక తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి పరమార్శించారు. ఎంపిని చూడగానే బాలిక తల్లి కన్నీరుమున్నీరయ్యారు. దీంతో ఎంపి శబరి వారినిఓదార్చారు. అధైర్యపడవద్దునేను మీకు అండగావుంటాను బాలికన వెతికి తెప్పించే బాధ్యత నాదే అనీ ధైర్యం చెప్పారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లినందికొట్కూరు రూరల్ సిఐవిజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్‌కు బాలిక ఎక్కడున్నా తొందరగా వెతికి బాలికను తల్లిదండ్రులకుఅప్పజెప్పాలనీఈ సంఘటనను సీరియస్‌గా తీసుకోవాలనీ సిఐ విజయభాస్కర్, ఎస్ఐ జయశేఖర్‌కు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశించారు.

## అయ్యప్పస్వామి గుడిలో పంచలోహ విగ్రహాలు చోరీ





**బేతంచెర్ల, జూలై 8, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని నంద్యాల రహదారిలో కొలువైన శ్రీ అయ్యప్పస్వామి ఆలయం నందు ఆదివారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు పంచలోహ విగ్రహాల ను దొంగలించారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇటీవల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన సు బ్రహ్మణ్యేశ్వరస్వామి, వినాయకుడుల పంచలోహ విగ్రహాలను రాత్రి 12.45గంటలకు గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ఆలయంలోకి చొరబడి దొంగించినట్లు సీసీ కెమెరాల్లో నమోదైందని వారు తెలిపారు. ఈ విగ్రహాల విలువ దాదాపు రూ.2లక్షలు ఉంటుందని వారన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిసింది.

## గిరిజన లంబాడి ముద్దుబిడ్డ బెల్లయ్య నాయక్‌కు చైర్మన్ పదవి



**కర్నూలు రూరల్,జూలై 8,ప్రభాతవార్త :** లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పిఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించడంతో ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన లంబాడీలందరికి దక్కిన గౌరవంగా భావిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపి గిరిజన బంజారా ప్రజలందరి తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాష్ నాయక్ తెలిపారు. బిర్లా కాంపౌండ్ నందు వారి కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాష్ నాయక్ మాట్లాడుతూ తేజావత్ బెల్లయ్య నాయక్ గత మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఏపి నందు మా తాండాలలో మా రాజ్యం మేము ఎంత జనాభానో మాకు అంత వాటా కావాలనే నినాదంతో ఎన్నో అలుపెరుగని ఉద్యమాలు చేశారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రిజర్వుడు గ్రామ పంచాయతీలను సాధించిన ఘనుడు,దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన ప్రజలను రాజ్యాంగ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రాజ్యాంగ హక్కులు దక్కే విధంగా నిస్వార్థంగా తన జీవితకాలం అంతా గిరిజనుల జాతి అభివృద్ధి,గౌరవం కోసం పరితపించే బెల్లయ్య నాయక్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారిని చైర్మన్‌గా ఎన్నుకోవడం గిరిజన జాతికి శుభపరిణామమని ఆయన అన్నారు. ఇలాగే వారు మరెన్నో అత్యున్నత పదవులు పొందాలని వారి సేవలు లంబాడి జాతికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాగరాజు నాయక్,రాము నాయక్,రామాంజనేయ నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి -మాజీ ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ, జూలై 8, ప్రభావార్తః** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణం నాలుగు రోడ్ల కూడలిలోని ఆయన విగ్రహానికి ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతకు ముందు స్థానిక వైఎసా ్సర్‌సీపీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకవర్గంలో ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు



**ఆత్మకూరు జూలై08,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ఆద్వర్యంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎస్సార్‌బిసి కాలనీలో మానవత వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు. అనంతరం వృద్ధుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుడ్డా శేషారెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో నేటికి వైఎస్సార్ చేసిన సేవలే ప్రజలు స్మరించుకుంటూ ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. తండ్రి మంచిన పరిపాలన రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసేందుకు వైసిపి నాయకుడుగా ముందుకు వెళ్లే విదంగా కార్యచరణ రూపొందిస్తున్నామని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచే విదంగా రాజకీయాలు కొనసాగిస్తానని పత్రిక ముఖంగా తెలియజేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు శాశ్వితమైన పరిష్కార పనులు చేపట్టారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ పెన్షన్లు, ఇందిరమ్మ గృహాలు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. నేడు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సక్రమంగా చూసుకోలేని వారు వృద్ధులను ఆనాధ ఆశ్రమంలో వదిలిపెట్టడం సరైంది కాదని వివరించారు. జన్మనిచ్చిన తల్లిద ండ్రులను కళ్ళముందర ఉంచుకోని వారి ఆరోగ్య స్థితిగతులు చూసుకున్నప్పుడే సమాజంలో మంచి గౌరవ ప్రతిష్టలు దక్కుతాయని వివరించారు. ఏ కష్టం వచ్చిన మానవత నిలయంలో ఉండే వృద్ధులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు అందించి వారికి చేదోడు వాదోడుగా వారి కష్టసుఖాలను పాలుపంచుకునే విదంగా వైసిపి న్యాయకత్వంతో రాజకీయం కొనసాగిస్తానని వృద్ధులకు, నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరామిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, వెలుగోడు సర్పంచ్ వేల్పూల జయపాల్, రోళ్ళపాడు క్రిష్ణారెడ్డి, సత్యంరెడ్డి, ఆత్మకూరు వైసిపి నాయకులు గోకారి, కలిముల్లా, జయకృష్ణ, రమేష్, జిలాని, ఎల్లాప ్ప, శివనాగిరెడ్డి, అచ్చయ్య, మహిళ నాయకురాలు దరగమ్మ, మేరమ్మ, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి వైఎస్సార్ - పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,జులై8,ప్రభాతవార్త :** రైతుల పక్షపాతి మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో సోమవారం మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్దుర్తికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాతబస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ,రూ.2కిలో బియ్యం,ఉచిత విద్యుత్తు,రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమపథకాలు అమలుచేసి పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడన్నారు.ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 నుంచి 2024 వరకు ప్రజలకు సంక్షేమపథకాలు అందించి రాజన్న రాజ్యం తీసుకువచ్చాడన్నారు.తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ జననేతగా నిలిచాడన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,జడ్పీటిసీ దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ కటారుకొండ మాధవరావు,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,నాయకులు రామళ్లకోట మాజీ ఎంపిటిసి క్రిష్ణారెడ్డి,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,క్రిష్ణాపురం యల్లస్వామి,నాగిరెడ్డి, బాలాజీ,బిటి.నాయుడు,ఎంపిటిసిలు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాక్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు



**మంత్రాలయం,జూలై 8,ప్రభాతవార్త:**

మంత్రాలయం నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఎవరికీ భయపడాలి ్సన అవసరం లేదని మీకు అండగా నేనుంటానని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మంత్రాలయంలో డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా ఎంఎల్ఏకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలను ఆదుకోవడానికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.రాష్ట్రం మొత్తం టిడిపి గాలివీచినా అందులో నన్ను ఎంఎల్ఏగా గెలిపించిన మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామన్నారు.నియోజకవర్గ ప్రజలే నాకుదేవుళ్ళన్నారు.కావున ఎవరు కూడా అధైర్య పడాలి ్సన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,సర్పంచ్ భీమయ్య,ఉప సర్పంచ్ పరమేష్,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,మల్లికార్జున,జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు



**నంద్యాల విద్య, జూలై 8, ప్రభాతవార్తః** రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి 210 బిటెక్ కళాశాలలకు, రెండు అర్కిటెక్చర్ కళాశాలలకు ఉత్తర్వులు జారీచేశారు. వివిధ రకాల బిటెక్ కోర్సులకు అత్యదికంగా రూ.1.03 లక్షల నుండి రూ.1.05 లక్షలకు, అత్యల్పంగా రూ.40 వేల చొప్పున నిర్ణయించారు. గుర్తింపు కార్డు, మెడికల్ టెస్టు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర విద్యార్థి కార్యక్రమాలన్ని ఈరుసుంలోకే రానున్నాయని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజుల కంటే డోనేషన్లు, క్యాపిటేషన్ వంటి తదితరాల పేరుతో ఎలాంటి మొత్తం వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాచేసిన వారిపై చట్టప్రకారం జరిమాన విధించడంతో పాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది,

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా



**కర్నూలు హాస్పిటల్, జూలై 8, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ హోటల్ శ్రీనివాసులును నాగరాజు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచానని పదవి అస్వాదీస్తు కూర్చోకుండా కష్టపడిపనిచేస్తానని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా కోస్తాప్రాంతంతో పోటీపడేలా జిల్లాను తీర్చిదిద్దుతామన్నారు. ఇక తెలుగుదేశం ప్రభుత్వంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఎంపీ నాగరాజు. వేదవతి గుండ్రేవుల నీటి ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు పరిశ్రమలు తీసుకువచ్చి జిల్లా స్థితిగతులు మారుస్తామని తెలిపారు.